1. వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కవచమని కింది వాటిలో దేన్ని పేర్కొంటారు?

ఎ. మాండమస్

బి. హెబియస్ కార్పస్

సి. కోవారెంటో

డి. సెర్సియోరరీ

2. శాసనసభ స్పీకర్ తన రాజీనామాను ఎవరికి సమర్పిస్తారు?

ఎ. ముఖ్యమంత్రి

బి. గవర్నర్

సి. డిప్యూటీ స్పీకర్

డి. హైకోర్టు న్యాయమూర్తి

3. లైంగిక వేధింపులకు వర్తించే చట్టాలు ఏ కేసులో నిర్దేశించబడ్డాయి?

ఎ. విశాఖ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్

బి. అనుజ్‌గార్గ్ వర్సెస్ భారత ప్రభుత్వం

సి. పి.కేశవానంద భారతి వర్సెస్ భారత ప్రభుత్వం

డి. శ్రేయాసింఘాల్ వర్సెస్ భారత ప్రభుత్వం

4. సుప్రీంకోర్టు జడ్జిని ఏ ఆధారాలపై తొలగించవచ్చును?

ఎ. సరికాని తీర్పు

బి. ప్రజాసంబంధ విషయాలకు మద్దతు

సి. నిరూపితమైన దుష్ప్రవర్తన లేక అసమర్థత

డి. రాష్ట్రపతి అభీష్టం మేరకు

5. భారతదేశంలో రాష్ట్రాల సరిహద్దులను మార్చే విధానం ఏ ప్రకరణలో ఉన్నది?

ఎ. 368

బి. 130

సి. 70

డి. 3

6. భారతదేశంలో పార్టీ రహిత ప్రజాస్వామ్యాన్ని ఎవరు ప్రతిపాదించారు?

ఎ. ఎం.ఎన్.రాయ్

బి. ఆచార్య వినోబాభావే

సి. జవహర్‌లాల్ నెహ్రూ

డి. జయప్రకాష్ నారాయణ్

7. సర్ఫ్-ఎ-ఖాస్ అనగా

ఎ. వ్యవసాయ భూములు

బి. అసైన్డ్ భూములు

సి. అడవి భూములు

డి. రాచరికపు భూములు

8. రాష్ట్ర గవర్నర్ పదవీ కాలం

ఎ. 2 సంవత్సరాలు

బి. 3 సంవత్సరాలు

సి. 4 సంవత్సరాలు

డి. 5 సంవత్సరాలు

9. రాజ్యసభ ప్రస్తుత డిప్యూటీ చైర్మన్ ఎవరు?

ఎ. ప్రొఫెసర్ నంబియార్

బి. హమీద్ అన్సారి

సి. నజ్మా హెప్తుల్లా

డి. ప్రొఫెసర్ పి.జె.కురియన్

10. ప్రస్తుతం అములులో ఉన్న ఆహార పథకాలను, ఆహార భద్రతా చట్టం 2013 ఈ కింది విధంగా మార్చింది

ఎ. అందరికీ న్యాయబద్ధమైన హక్కుగా

బి. ఆర్థికంగా వెనుకబడిన వారికి న్యాయపరమైన హక్కుగా

సి. సామాజికంగా బలహీనవర్గాలకు హక్కుగా

డి. సాంస్కృతికపరమైన వెనుకబాటుకు గురైన వారికి హక్కుగా

11. భారత రాజ్యాంగంలో ఆస్తి హక్కు అనేది

ఎ. చట్టపరమైన హక్కు

బి. ప్రాథమిక హక్కు

సి. సహజ హక్కు

డి. ఒక ఆదేశిక సూత్రం

12. భారతదేశంలో విద్య ఏ జాబితాలో ఉంది?

ఎ. రాష్ట్ర జాబితా

బి. కేంద్ర జాబితా

సి. ఉమ్మడి జాబితా

డి. అవశిష్ట జాబితా

13. 'రంప తిరుగుబాటు' రూపకర్త

ఎ. భాగ్యరెడ్డి వర్మ

బి. మల్లు దొర

సి. అల్లూరి సీతారామరాజు

డి. వీరయ్య దొర

14. సమాచారహక్కు చట్టానికి సంబంధించి ఈ కింది వానిలో సరైనది కానిది ఏది?

ఎ. పారదర్శకతను మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం

బి. అవినీతిని అరికట్టడం

సి. సుపరిపాలనను ప్రోదిచేయడం

డి. ప్రజల నుంచి సమాచారాన్ని రాబట్టడం

15. భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణలో వికలాంగుల సంక్షేమం పేర్కొనబడింది?

ఎ. 41

బి. 42

సి. 44

డి. 51

16. ఈ కింది వాటిలో కాకతీయులు నిర్మించని చెరువు ఏది?

ఎ. బయ్యారం

బి. ఘనపురం

సి. పాకాల

డి. డిండి

17. చార్మినార్ వాస్తుశిల్పి ఎవరు?

ఎ. మహమ్మద్ కుతుబ్‌షా

బి. జంషీద్ కుతుబ్‌షా

సి. మీర్ మొమిన్ అస్త్రాబాది

డి. తానీషా

18. నిజాం రాష్ట్ర జనసంఘం మొదటి అధ్యక్షుడు ఎవరు?

ఎ. కె.వి.రంగారెడ్డి

బి. ఎం.హనుమంతరావు

సి. ఎ.వీరభద్రరావు

డి. ఎస్.ప్రతాపరెడ్డి

19. హైదరాబాద్‌లోని రెసిడెన్సీ భవనంపై కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేసింది ఎవరు?

ఎ. కాళోజీ నారాయణరావు

బి. బూర్గుల రామకృష్ణారావు

సి. ఎం.నర్సింగరావు

డి. పద్మజా నాయుడు

20. తెలంగాణ ప్రథమ నవల 'ప్రజల మనిషి' రాసింది ఎవరు?

ఎ. వాసిరెడ్డి భాస్కరరావు

బి. సుంకర సత్యనారాయణ

సి. కాళోజీ

డి. వట్టికోట ఆళ్వార్ స్వామి

21. హైదరాబాద్ రాష్ట్రానికి ఎన్నికైన మొదటి ముఖ్యమంత్రి

ఎ. బి.రామకృష్ణారావు

బి. కె.వి.రంగారావు

సి. ఎ.కాళేశ్వరరావు

డి. ఎన్.సంజీవరెడ్డి

22. తెలంగాణ ప్రజాసమితిలో ముఖ్యభూమిక పోషించిన మహిళా నాయకురాలు ఎవరు?

ఎ. సంగం లక్ష్మీబాయి

బి. టి.సదాలక్ష్మి

సి. మల్లు స్వరాజ్యం

డి. ఈశ్వరీబాయి

23. తెలంగాణ ఉద్యమ సమయంలో జె.ఎ.సి. (JAC) సాగర హారాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?

ఎ. నిజాంసాగర్

బి. హిమాయత్‌సాగర్

సి. హుస్సేన్‌సాగర్

సి. ఉస్మాన్‌సాగర్

24. 2009 సంవత్సరంలో తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన సుప్రీంకోర్టు తీర్పు ఏది?

ఎ. పోలీస్ నియామక ప్రక్రియలో హైదరాబాద్‌ను ఫ్రీజోన్‌గా ప్రకటించటం

బి. ముల్కీ నిబంధనల రద్దు

సి. జి.వో.610 రద్దు

డి. రాష్ట్రపతి ఉత్తర్వు రద్దు

25. 2001లో TRS పార్టీ స్థాపించబడినప్పుడు పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకోవటానికి తన ఇంటిలో పార్టీ ఆఫీసు ఏర్పాటు చేసుకోవటానికి అనుమతించింది ఎవరు?

ఎ. డాక్టర్ మల్లిఖార్జున్

బి. డాక్టర్ ఎం.చెన్నారెడ్డి

సి. కొండా లక్ష్మణ్ బాపూజీ

డి. శ్రీధర్‌రెడ్డి

26. 'ఇండియా టుడే' గ్రంథ రచయిత ఎవరు?

ఎ. ఎ.ఓ.హ్యూమ్

బి. ఆర్.పి.దత్

సి. విలియం విడ్డెన్‌బర్గ్

డి. బిపిన్ చంద్ర

27. విలియం బెంటింక్ నియమించిన 'న్యాయ కమిషన్'కు అధ్యక్షులు ఎవరు?

ఎ. లార్డ్ మెకాలే

బి. డబ్ల్యు.డబ్ల్యు.హంటర్

సి. చార్లెస్ ఉడ్

డి. లార్డ్ మింటో

28. భారతదేశంలో ప్రచురితమైన మొదటి దినపత్రిక

ఎ. కలకత్తా గెజిట్

బి. కలకత్తా క్రానికల్

సి. బాంబే హెరాల్డ్

డి. బెంగాల్ గెజిట్

29. 'గులాంగిరి' రచయిత ఎవరు?

ఎ. జోతిబా పూలే

బి. జి.హెచ్.దేశ్‌ముఖ్

సి. ఎం.జి.రనడే

డి. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

30. ఈ కింది వారిలో చంపారన్ సత్యాగ్రహంలో పాల్గొన్న నాయకుడు ఎవరు?

ఎ. బాలగంగాధర్ తిలక్

బి. సుభాష్ చంద్రబోస్

సి. వల్లభాయ్ పటేల్

డి. రాజేంద్ర ప్రసాద్

31. 1917 రష్యా విప్లవాన్ని స్తుతిస్తూ పద్యాలు రాసింది ఎవరు?

ఎ. సరోజినీ నాయుడు

బి. రబీంద్రనాథ్ ఠాగూర్

సి. మహమ్మద్ ఇక్బాల్

డి. సుబ్రహ్మణ్య భారతి

32. ఈ కింది వారిలో కాకోరి కుట్ర కేసుతో సంబంధం లేనిది ఎవరికి?

ఎ. రోషన్‌లాల్

బి. చంద్రశేఖర్ ఆజాద్

సి. అష్ఫఖుల్లా ఖాన్

డి. సూర్యసేన్

33. శారదా చట్టం ఏ సంవత్సరంలో చేయబడింది?

ఎ. 1929

బి. 1919

సి. 1939

డి. 1949

34. భారత ఉక్కుపరిశ్రమ పితామహుడు?

ఎ. హోమి. జె. బాబా

బి. జంషెడ్‌జీ టాటా

సి. ధీరూభాయ్ అంబాని

డి. ఆనంద్ గోస్వామి

35. బెంగాల్ విభజన రద్దయిన సంవత్సరం

ఎ. 1910

బి. 1911

సి. 1912

డి. 1913

36. భారతదేశంలో ఉపగ్రహ డేటా ప్రాసెసింగ్ జరిగే కేంద్రం

ఎ. NRSC

బి. ISRO

సి. IIRS

డి. SHAR

37. వలసవల్ల సంభవించని పరిణామం

ఎ. స్త్రీ, పురుష నిష్పత్తిలో మార్పు

బి. జనాభావృద్ధి/ తరుగుదల

సి. జనసాంద్రత వృద్ధి/ తరుగుదల

డి. భూకంపాలు

38. సివాలిక్ పర్వతాలకు మరో పేరు

ఎ. లెస్సర్ హిమాలయాలు

బి. గ్రేటర్ హిమాలయాలు

సి. ఔటర్ హిమాలయాలు

డి. ఇన్నర్ హిమాలయాలు

39. ఈ కింది వాటిలో ఏది తోట వ్యవసాయానికి చెందిన పంట కాదు?

ఎ. తేయాకు

బి. చెరకు పంట

సి. కాఫీ

డి. రబ్బరు

40. తెలంగాణ రాష్ట్రానికి పశ్చిమ వైపు ఆనుకుని ఉన్న రాష్ట్రాల సంఖ్య

ఎ. 3

బి. 4

సి. 5

డి. 6

41. ప్రాణహిత నది ఏ జిల్లాలో ప్రవహిస్తుంది?

ఎ. ఆదిలాబాద్

బి. రంగారెడ్డి

సి. మహబూబ్‌నగర్

డి. మెదక్

42. చెంచు తెగ ఎక్కువగా నివసించే జిల్లా

ఎ. నల్గొండ

బి. మహబూబ్‌నగర్

సి. ఖమ్మం

డి. కరీంనగర్

43. ఇటీవల తెలంగాణలోని ఏ ప్రాంతంలో ఇనుప ఖనిజం నిల్వలు బయటపడ్డాయి?

ఎ. బయ్యారం

బి. జన్నారం

సి. గన్నవరం

డి. మైలారం

44. తెలంగాణలో గౌడ లేదా గౌండ్ల కులస్తులు ఏ సాంప్రదాయ వృత్తి కలిగి ఉన్నారు?

ఎ. భవన నిర్మాణం

బి. కల్లుగీత

సి. చేపలు పట్టడం

డి. నేత

45. కడెం రిజర్వాయర్ ఎక్కడ ఉంది?

ఎ. ఆదిలాబాద్ జిల్లా

బి. కరీంనగర్ జిల్లా

సి. నల్గొండ జిల్లా

డి. కృష్ణా జిల్లా

46. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పేరు?

ఎ. జవహర్ కాలువ

బి. మహబూబ్ కాలువ

సి. కె.ఎల్.రావు కాలువ

డి. లాల్‌బహదూర్ కాలువ

47. ‘కిన్నెరసాని’

ఎ. చలం నవలపేరు

బి. దాసరి నారాయణరావు సినిమా

సి. ఖమ్మం జిల్లాలో ఒక నది

డి. వరంగల్ జిల్లాలో ఒక చారిత్రక చెరువు పేరు

48. NSKFDC అంటే?

ఎ. నేచురల్ సోర్సెస్ కృషి ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

బి. నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

సి. నామినల్ సేవింగ్స్ కిన్‌ఫిష్ ఫ్యామిలీ అండ్ డైరెక్షన్ కమిటీ

డి. నేషనల్ సఫాయి కిన్‌షిప్ ఫైనాన్స్ అండ్ డివిజన్ కమిటీ

49. వయోవృద్ధుల సామాజిక, మానసిక, జ్ఞాన, జీవ సంబంధమైన అధ్యయనాన్ని ఏమంటారు?

ఎ. జెరంటాలజీ

బి. ఆర్నిథాలజీ

సి. ఎటిమాలజీ

డి. ఎంటమాలజీ

50. ‘Wealth of Nations’ గ్రంథ రచయిత ఎవరు?

ఎ. అమర్త్యసేన్

బి. ఆడమ్ స్మిత్

సి. కార్ల్‌మార్క్స్

డి. జయతీఘోష్

51. GST అంటే?

ఎ. జనరల్ సేల్స్ ట్యాక్స్

బి. గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్

సి. జనరల్ సర్వీస్ ట్యాక్స్

డి. గ్రాస్ సర్వీస్ ట్యాక్స్

52. జన్‌ధన్ యోజన ఉద్దేశం ఏమిటి?

ఎ. గ్రామీణ పేదల ఉత్పాదకత పెంచడం

బి. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి

సి. మహిళల రాజకీయ స్వావలంబన

డి. ఆర్థికంగా సమ్మిళితం (inclusion) చేయడం

53. మిశ్రమ ఆర్థిక విధానాలు అనుసరించిన వ్యక్తి?

ఎ. అమర్త్యసేన్

బి. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

సి. జవహర్‌లాల్ నెహ్రూ

డి. మహాత్మాగాంధీ

54. 12వ పంచవర్ష ప్రణాళిక రూపొందించిన సంస్థ

ఎ. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్

బి. నితి ఆయోగ్

సి. ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా

డి. ప్లానింగ్ కమిషన్ ఆఫ్ ఇండియా

55. తెలంగాణలోని ఏ జిల్లా తక్కువ జనసాంద్రత కలిగి ఉంది?

ఎ. ఆదిలాబాద్

బి. ఖమ్మం

సి. మహబూబ్‌నగర్

డి. నిజామాబాద్

56. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ అక్షరాస్యత

ఎ. 72.90%

బి. 66.50%

సి. 73%

డి. 65.50%

57. 'ప్రస్తుత బీడు భూములు' అంటే?

ఎ. ఈ సంవత్సరంలో సాగుచేయని భూమి

బి. రెండేళ్లుగా సాగులో లేని భూమి

సి. ప్రస్తుత సంవత్సరం సాగులో ఉన్న భూమి

డి. రెండేళ్లకు పైగా సాగులో లేని భూమి

58. ఆహార పంటలకు కనీస మద్దతు ధర ఎవరు నిర్ణయిస్తారు?

ఎ. వ్యవసాయ మంత్రిత్వశాఖ, కేంద్ర ప్రభుత్వం

బి. రాష్ట్ర ప్రభుత్వం

సి. వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్

డి. ఆహార, వ్యవసాయ సంస్థ

59. రైల్వేలు దీనికి ఉపరంగం

ఎ. ప్రాథమిక రంగం

బి. ద్వితీయ రంగం

సి. ఇతర రంగం

డి. తృతీయ రంగం

60. 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా' పాట రచయిత ఎవరు?

ఎ. గద్దర్

బి. గూడ అంజయ్య

సి. గోరటి వెంకన్న

డి. అందెశ్రీ

61. లక్నవరం చెరువు ఎక్కడ ఉంది?

ఎ. వరంగల్ జిల్లా

బి. ఖమ్మం జిల్లా

సి. నిజామాబాద్ జిల్లా

డి. కరీంనగర్ జిల్లా

62. 'మీజాన్' అనేది

ఎ. ఉర్దూ చలనచిత్రం

బి. హైదరాబాద్ నుంచి వెలువడిన వార్తాపత్రిక

సి. తెలంగాణలో 18వ శతాబ్ది కాలంనాటి చారిత్రక కట్టడం

డి. కాకతీయుల కాలంనాటి నీటిపారుదల ప్రాజెక్టు

63. 'కురుమూర్తి' జాతర ఏ జిల్లాలో ప్రసిద్ధి?

ఎ. నల్గొండ

బి. నిజామాబాద్

సి. మహబూబ్‌నగర్

డి. హైదరాబాద్

64. గోలకొండ పత్రిక వ్యవస్థాపక సంపాదకులు ఎవరు?

ఎ. అడివి బాపిరాజు

బి. క్రిష్ణస్వామి ముదిరాజ్

సి. రాజారామేశ్వర్‌రావు

డి. సురవరం ప్రతాపరెడ్డి

65. 'గటుక' అనే తెలంగాణ సాంప్రదాయ ఆహారాన్ని దేనితో తయారు చేస్తారు?

ఎ. మొక్కజొన్న

బి. గోధుమలు

సి. బియ్యం

డి. చక్కెర

66. బతుకమ్మలో ఏ పూవును ప్రధానంగా వాడతారు?

ఎ. గునుగు

బి. గానుగ

సి. సెనగ

డి. గులాబీ

67. రంగం అనే భవిష్యవాణి దేనితో ముడిపడి ఉంటుంది?

ఎ. సికింద్రాబాద్ బోనాలు

బి. బతుకమ్మ

సి. కోలాటం

డి. దసరా ఊరేగింపు

68. మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు స్వగ్రామం

ఎ. మంథని

బి. ధర్మపురి

సి. బ్రాహ్మణపల్లి

డి. వంగర

69. తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎవరు?

ఎ. అల్లం నారాయణ

బి. పేర్వారం రాములు

సి. నిరంజన్‌రెడ్డి

డి. పిడమర్తి రవి

70. కాళోజి నారాయణరావు శతజయంతి ఉత్సవాలు జరిగిన సంవత్సరం

ఎ. 2012

బి. 2013

సి. 2014

డి. 2015

71. సిస్టయిస్ అనే ఇన్‌ఫెక్షన్ ఈ కింది అవయవానికి సంబంధించింది

ఎ. కాలేయం

బి. మూత్రపిండాలు

సి. క్లోమము

డి. ఊపిరితిత్తులు

72. డెంగ్యూ వ్యాధిని వ్యాపింపచేసే దోమ పేరు

ఎ. ఏడిస్

బి. అనాఫిలస్

సి. క్యూలెక్స్

డి. రోలెక్స్

73. నాసా (NASA) యొక్క ప్రఖ్యాత అంతరిక్ష టెలిస్కోప్ పేరు

ఎ. బబుల్

బి. డబుల్

సి. రబుల్

డి. హబుల్

74. ఫెంగ్యూన్-110B అనే వాతావరణ సంబంధ ఉపగ్రహాన్ని ప్రయోగించిన దేశం

ఎ. జపాన్

బి. చైనా

సి. దక్షిణ కొరియా

డి. రష్యా

75. అంతరిక్ష పరిశోధక నౌక PSLV-C14 ఇటీవల ఓషియాసాట్-2తో పాటు

ఎన్ని నానో ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్ళింది?

ఎ. ఐదు

బి. ఆరు

సి. ఏడు

డి. తొమ్మిది

76. మానవ శరీరంలో అతి పొడవైన ఎముక ఏది?

ఎ. తొడ ఎముక

బి. హ్యూమర్

సి. వెన్నెముక (Spinal Cord)

డి. ముంగాలి ఎముక (Calf bone)

77. 'షూటింగ్ స్టార్' (Shooting Star) అనేది ఒక

ఎ. వాతావరణంలో స్థిరవడితో ప్రయాణించే ప్రకాశవంతమైన పదార్థం

బి. తోకచుక్క (Comet)

సి. భూవాతావరణంలోకి రాగానే జ్వాలగా ఎగిసిపడే ఉల్క (Meteoroid)

డి. స్థిరవడితో ప్రయాణించే నక్షత్రం

78. 'క్యోట్ ప్రోటోకాల్' దీనికి సంబంధించినది

ఎ. వాతావరణ మార్పు

బి. జంతుబలి

సి. మాదక ద్రవ్యాల దుర్వినియోగం

డి. మనుషుల అక్రమ రవాణా

79. 1984లో భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు కారణమైన రసాయనం

ఎ. కార్బన్ మోనాక్సైడ్

బి. మిథైల్ ఐసోసయనేట్

సి. ఇథైల్ ఐసోసయనేట్

డి. సయనో హైడ్రిన్

80. ‘ఊలజి’ (Oology) అంటే దేని అధ్యయనానికి సంబంధించిన శాస్త్రం

ఎ. సూర్య కిరణాలు

బి. పక్షుల గుడ్లు

సి. పూల రేకలు

డి. సముద్ర అలలు

81. ప్రవాళ భిత్తికల (Coral reefs) సంరక్షణార్థం భారత ప్రభుత్వం ఈ కింది దానిని మెరైన్ పార్క్‌గా ప్రకటించింది.

ఎ. గల్ఫ్ ఆఫ్ కచ్

బి. లక్షదీవులు

సి. గల్ఫ్ ఆఫ్ మన్నార్

డి. అండమాన్ దీవులు

82. సాధారణంగా ఏ రకమైన ప్రకృతి వైపరీత్యాలకు బీమా వర్తించదు?

ఎ. భూకంపాలు

బి. అగ్నిపర్వత విస్ఫోటనాలు

సి. కొండచరియలు విరిగి పడటం

డి. వరదలు

83. దౌత్య సంబంధాల పునరుద్ధరణకు అమెరికా ఇటీవల ఏ దేశంతో చారిత్రక ఒప్పందం చేసుకుంది?

ఎ. ఆఫ్ఘనిస్తాన్

బి. సిరియా

సి. ఇరాక్

డి. క్యూబా

84. ‘అల్‌జజీరా’ అనేది ఒక

ఎ. టెలివిజన్ చానల్

బి. అరబ్ ఉపగ్రహం పేరు

సి. భారతదేశంలో సౌదీ అరేబియా దౌత్యవేత్త

డి. తెలంగాణలోని ముస్లింల సాధికారత కోసం ప్రారంభించబడిన పథకం

85. కింది వాటిలో సరైనది

ఎ. ఐక్యరాజ్య సమితిలో భారతదేశం శాశ్వత సభ్యదేశం

బి. ఐక్యరాజ్య సమితిలో భారతదేశం శాశ్వత సభ్యదేశం కాదు

సి. ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం అనే భావన లేదు

డి. ఐక్యరాజ్య సమితిలో ఇటీవల శాశ్వత సభ్యత్వం అనే భావన రద్దు చేయబడింది

86. SAARC ఉపగ్రహాన్ని ప్రతిపాదించిన దేశం

ఎ. బంగ్లాదేశ్

బి. ఇండియా

సి. పాకిస్తాన్

డి. శ్రీలంక

87. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు ఇటీవల చైనాలో ఏ నగరంలో జరిగింది.

ఎ. షాంఘై

బి. బీజింగ్

సి. డాలియన్

డి. హాంగ్‌జో

88. వింబుల్డన్-2015లో మహిళల డబుల్స్‌లో గెలుపొందినది

ఎ. షరపోవా, నవ్రతిలోవా

బి. వీనస్, సెరెనా విలియమ్స్

సి. సానియా మీర్జా, హింగిస్

డి. సైనా నెహ్వాల్, సానియా మీర్జా

89. దళిత ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల సహాయార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం పేరు

ఎ. TASK

బి. TS-IPASS

సి. T-PRIDE

డి. T-HUB

90. 'హరితహారం' కార్యక్రమం ప్రారంభింపబడిన తేది

ఎ. జులై 2, 2015

బి. జులై 3, 2015

సి. జులై 4, 2015

డి. జులై 5, 2015

91. సాగునీటి చెరువుల పునరుద్ధరణ కోసం ప్రారంభించబడిన పథకం

ఎ. జలయజ్ఞం

బి. జలమండలి

సి. మిషన్ కాకతీయ

డి. గ్రామజ్యోతి

92. ప్రొ-కబడ్డీ లీగ్ ఏర్పాటైన సంవత్సరం

ఎ. 2012

బి. 2013

సి. 2014

డి. 2015

93. పేద ముస్లిం వధువులకు ఆర్థిక సహాయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథకం పేరు

ఎ. షాదీ ముబారక్

బి. నిఖా ముబారక్

సి. ఈద్ ముబారక్

డి. బేటీ బచావో

94. 'ఇచ్చంపల్లి' ఏ జిల్లాలో ఉంది

ఎ. కరీంనగర్

బి. వరంగల్

సి. ఆదిలాబాద్

డి. మెదక్

95. 'అలీసాగర్' ఎత్తిపోతల ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉంది?

ఎ. మెదక్

బి. నల్గొండ

సి. నిజామాబాద్

డి. హైదరాబాద్

96. 'వెట్టి' అనగా

ఎ. తక్కువ వేతనానికి పని చేయటం

బి. వేతనం లేకుండా పనిచేయడం

సి. దినసరి కూలీగా పనిచేయడం

డి. ఒప్పంద కూలీగా పనిచేయడం

97. దీని స్థానంలో NITI ఆయోగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది

ఎ. అంతర్‌రాష్ట్ర మండలి

బి. భారతీయ రిజర్వు బ్యాంకు

సి. ప్రణాళికా సంఘం

డి. యు.జి.సి

98. ‘డిజిటల్ ఇండియా’ను ప్రారంభించింది?

ఎ. కేంద్ర ప్రభుత్వం

బి. టి.సి.ఎస్

సి. ఫేస్‌బుక్

డి. మైక్రోసాఫ్ట్

99. ‘అదాని’ అనేది

ఎ. అంతరిక్ష శాస్త్రవేత్తలు కనుగొన్న కొత్త నక్షత్రం

బి. భారతీయ గనుల తవ్వకాల కంపెనీ

సి. సర్దార్ పటేల్ యొక్క అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటుచేయబోతున్న గుజరాత్‌లోని ఒక ప్రదేశం

డి. ఇటీవల గుజరాత్ తీరంలో కనుగొనబడిన ఒక కొత్త జాతి చేప

100. VST అనగా

ఎ. వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ

బి. వ్యాల్యూ ఆడెడ్ సర్వీస్ ట్యాక్స్

సి. విదేశీ సాటిలైట్ టర్మినల్

డి. వాయిస్ స్టిములేటెడ్ టెస్ట్

101. ఇ-గవర్నెన్స్ మరియు సాంకేతిక సమాచార వ్యవస్థ (IT)లను సమర్థవంతంగా వినియోగించుకుంటున్నందుకు ఇటీవల స్కో ఆర్డర్ ఆఫ్ మెరిట్ (Skoh-Order-of merit) జాతీయ అవార్డును పొందిన రాష్ట్రం ఏది?

ఎ. తెలంగాణ

బి. గోవా

సి. ఆంధ్రప్రదేశ్

డి. హర్యానా

102. తెలంగాణ రాష్ట్ర పుష్పం

ఎ. తంగేడు

బి. గులాబి

సి. చేమంతి

డి. గునుగు

103. 'ఆక్సెసిబుల్ ఇండియా' అనే నినాదం దేనికి సంబంధించినది?

ఎ. పర్యాటక రంగం

బి. పిల్లల చదువులు

సి. గ్రామ పంచాయతీల సాధికారత

డి. శారీరక వికలాంగులు

104. 'ఇండామిటబుల్ స్పిరిట్' అనే పుస్తక రచయిత ఎవరు?

ఎ. స్వామి వివేకానంద

బి. ఎ.పి.జె.అబ్దుల్ కలాం

సి. బాబా రాందేవ్

డి. శివానంద

105. భారతదేశ ద్వీపకల్పంలో గల శిలలు

ఎ. ఆర్కియన్

బి. టెర్షరీ

సి. ప్లీస్టోసీన్

డి. తాజా నిల్వలు (Recent Deposits)

106. గంగా మైదాన ప్రాంతంలో వర్షపాత తీవ్రత ఈ విధంగా తగ్గుతూ పోతుంది.

ఎ. ఉత్తరం నుంచి దక్షిణం

బి. దక్షిణం నుంచి ఉత్తరం

సి. తూర్పు నుంచి పడమర

డి. పడమర నుంచి తూర్పు

107. భారతదేశంలో పరిమాణాన్ని బట్టి అత్యంత చిన్న జిల్లా

ఎ. డయూ

బి. యానాం

సి. మహే

డి. సెంట్రల్ ఢిల్లీ

108. అమరావతి నది దేని ఉపనది

ఎ. కృష్ణా

బి. గోదావరి

సి. తుంగభద్ర

డి. కావేరి

109. ఈ కింది వానిలో ఏది భారత ఉపగ్రహ సెన్సర్?

ఎ. HRV

బి. MSS

సి. LISS-2

డి. TM

110. 'దాసి'

ఎ. అల్లం రాజయ్య రాసిన కథ

బి. నర్సింగరావు తీసిన సినిమా

సి. వైకుంఠం వేసిన పెయింటింగ్

డి. సుద్దాల హనుమంతు దర్శకత్వం వహించిన నాటకం

111. 1975 రాష్ట్రపతి ఉత్తర్వులతో పాటు 610 జీవో అమలుతీరును పరిశీలించడానికి ఏర్పాటైన ఏకసభ్య కమిషన్

ఎ. లలిత్ భార్గవ

బి. వాంచూ

సి. గిర్‌గ్లానీ

డి. అమ్రిక్‌సింగ్

112. కూరగాయల నూనె (వెజిటబుల్ ఆయిల్) నుంచి వనస్పవతిని తయారు చేసే ప్రక్రియలో ఉపయోగించే వాయువు.

ఎ. హైడ్రోజన్

బి. ఆక్సిజన్

సి. నైట్రోజన్

డి. కార్బన్ డైఆక్సైడ్

113. సూర్యరశ్మి (Sunshine) విటమిన్ అనగా?

ఎ. విటమిన్-D

బి. విటమిన్-B12

సి. విటమిన్-C

డి. విటమిన్-A

114. ధమనులలో పీడనాన్ని కొలిచే సాధనం

ఎ. పిక్నో మీటర్

బి. హిప్సో మీటర్

సి. స్ఫిగ్మో స్కోప్

డి. స్ఫిగ్మో మానో మీటర్

115. GSLV-D6లో ఉపయోగించే ఇంధనం పేరు

ఎ. పెట్రోల్ మరియు గ్యాస్

బి. ఇథనాల్ మరియు డీజిల్

సి. ద్రవ ఆక్సిజన్ మరియు పెట్రోల్

డి. ద్రవ ఆక్సిజన్ మరియు ద్రవ హైడ్రోజన్ ప్రొపెల్లంట్లు

116. భారతదేశ మొట్టమొదటి సూపర్ కంప్యూటర్

ఎ. అగ్ని

బి. త్రిశూల్

సి. పరమ్

డి. ఆర్యభట్ట

117. 'కంప్యూటర్ ప్రోగ్రామర్‌కు' ఉండవలసిన ప్రాథమిక అవశ్య లక్షణం

ఎ. గణితాత్మక బుద్ధి కుశలత

బి. తార్కిక బుద్ధి కుశలత

సి. కళాత్మక బుద్ధి కుశలత

డి. శాస్త్రీయ బుద్ధి కుశలత

118. 'విముక్తి కోసం' సినిమా నిర్మాత పేరు

ఎ. నారదాసు లక్ష్మణ్‌రావు

బి. నాదెండ్ల మనోహర్

సి. దాసరి నారాయణరావు

డి. ఆర్.నారాయణమూర్తి

119. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పార్లమెంటు భవనం దగ్గర ఆత్మాహుతి చేసుకున్న యువకుడి పేరు?

ఎ. యాదయ్య

బి. ఇషాంత్‌రెడ్డి

సి. యాదిరెడ్డి

డి. యుగేందర్‌రెడ్డి

120. ‘నాగేటి చాళ్లల్ల నా తెలంగాణ’ అనే ప్రఖ్యాత గేయ రచయిత

ఎ. గోరెటి వెంకన్న

బి. గద్దర్

సి. నందిని సిద్ధారెడ్డి

డి. దేశపతి శ్రీనివాస్

| | | | | | |
|---|---|---|---|---|---|
| 121 | Use the correct punctuation in the following sentence:<br>When I go to the supermarket, I ___ll buy tomatoes, potatoes and onions. | . | ' | ? | , |
| 122 | Use the correct punctuation in the following sentence:<br>Oh God___ I've lost my wallet. | ? | ! | : | ‘ |
| 123 | Choose the correct response:<br>Is it hot or cold in May? | In May is hot | Its is quite not not in May | It makes very hot in May | It is hot in May |
| 124 | Choose the correct response:<br>Do you brush your teeth after every meal? | Yes, I do | I always brushing my teeth | Yes, I brush the tooth after every meal | I twice a brush my tooth |
| 125 | Choose the best synonym for the following:<br>Weird | strange | great | unhealthy | typical |
| 126 | Choose the best synonym for the following:<br>Disgusting | tasty | aversion | good | flavourful |
| 127 | Choose the correct word of the misspelled word:<br>Euipment | Euipiment | Equipimen t | Equipment | Equepme t |
| 128 | Choose the correct word of the misspelled word:<br>Embarrassad | Embarasse d | Embarrass ed | Embarased | Embarras ed |
| 129 | Fill in the blank with the correct word:<br>How many ____ study English as a second language? | person | people | people’s | person’s |
| 130 | Fill in the blank with the correct word:<br>Five ___ started a computer services company | Woman | Woomen | Women | Woman’s |
| 131 | Choose the correct word from the following:<br>This flower is ____than that one. | More beautiful | Most beautiful | Beautifully | Beauty |
| 132 | Choose the correct word from the following:<br>We had a ____ time in Hyderabad. | Greatly | Grand | Gracious | Great |
| 133 | Which word denotes the place of living ? | Acomodati on | Acrredtion | Accommoda tion | Abbreviat ion |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 134 | Which word is used for pens, papers, envelopes etc? | Stationery | Stationary | Stationerry | Stationar ry |
| 135 | The table wear is known as | crakery | crockery | crakeri | crokary |

136. సూచనలు: ఈ ప్రశ్నలో ఒక ప్రకటన (Statement) మరియు రెండు 'భావించిన అంశాలు' (Assumptions) ఇవ్వబడ్డాయి. ఒక ప్రకటన చేయడానికి ఉపయోగపడుతూ నిజాలుగా భావించిన అంశాలనే 'భావించిన అంశాలుగా' పేర్కొనవచ్చు. 'భావించిన అంశాల' ఆధారంగానే ప్రకటన చేయడం జరుగుతుంది. ఇచ్చిన ప్రకటన మరియు 'భావించిన అంశాలను' పరిశీలించి ప్రకటన చేయడానికి ఏ అంశం లేదా అంశాలు భావించబడ్డాయో గుర్తించండి.

ప్రకటన: చాలా కాలం నుంచి కోరుతున్నప్పటికీ కాలనీలో తపాలా కార్యాలయం ఏర్పాటు చేయబడలేదు. కాలనీకి అతి దగ్గరలో ఉన్న తపాలా కార్యాలయం సుమారు 4 కిలోమీటర్ల దూరంలో ఉంది.

భావించిన అంశం-1: ఈ మధ్య ప్రజలు తపాలా సేవలను ఉపయోగించుకోవడం లేదు.

భావించిన అంశం-2: తమ కాలనీలో తపాలా కార్యాలయం ఉండాలని కాలనీవాసుల కోరిక.

ఎ. భావించిన అంశం-1 మాత్రమే

బి. భావించిన అంశం-2 మాత్రమే

సి. భావించిన అంశం-1 మరియు 2 కావు

డి. భావించిన అంశం-1 మరియు 2

137. ఈ ప్రశ్నలో ఒక ప్రకటన (Statement) మరియు రెండు నిర్ణయాలు (Conclusions) ఇవ్వబడ్డాయి. ఇవ్వబడ్డ ప్రకటనను పూర్తి నిజంగా భావిస్తూ ఏ నిర్ణయాలు ప్రకటన ఆధారంగా మరియు తర్కబద్ధంగా చేయబడినవో గుర్తించండి.

నిర్ణయం-1: ఉల్లిపాయల ధర పెరగడానికి కారణం తగినంత సరఫరా లేకపోవడమే.

నిర్ణయం-2: ఢిల్లీతో పోలిస్తే హైదరాబాద్‌లో ఉల్లిపాయల ధర తక్కువే.

ఎ. నిర్ణయం-1 మాత్రమే

బి. నిర్ణయం-2 మాత్రమే

సి. నిర్ణయం-1 మరియు 2 కావు

డి. నిర్ణయం-1 మరియు 2 కూడా

138. సూచనలు: ఇచ్చిన ప్రశ్నలో ఒక ప్రకటన (Statement) మరియు రెండు తీసుకోవలసిన చర్యలు ( Course of action) ఇవ్వబడ్డాయి. తీసుకోవలసిన చర్య ప్రకటనలోని సమస్యకు పరిష్కారం చూపుతూ పాలనా సౌలభ్యంగాను మరియు అమలుకు వీలుగాను ఉండాలి. ప్రకటనలో పేర్కొన్న అంశాలను నిజాలుగా భావించాలి. ప్రకటనను మరియు తీసుకోవలసిన చర్యలను పరిశీలించిన పిదప మీరు తీసుకునే నిర్ణయం ఏమిటి?

ప్రకటన: ఆహారం తీసుకున్న తరువాత వసతి గృహంలో ఉండే చాలా మంది విద్యార్థులు అనారోగ్యానికి గురి అయ్యారు. వారు తీసుకున్న ఆహారం కలుషితమైందని గుర్తించారు.

తీసుకోవలసిన చర్య-1: కాంటీన్‌ను తక్షణమే మూసివేయాలి.

తీసుకోవలసిన చర్య-2: ప్రిన్సిపాల్, ఇతర అధికారులను తక్షణమే తాత్కాలికంగా తొలగించాలి.

ఎ. తీసుకోవలసిన చర్య-1 మాత్రమే అర్హమైనది

బి. తీసుకోవాల్సిన చర్య-2 మాత్రమే అర్హమైనది

సి. ఇవ్వబడ్డ రెండు తీసుకోవాల్సిన చర్యలు అనర్హమైనవి

డి. ఇవ్వబడ్డ రెండు తీసుకోవాల్సిన చర్యలు అర్హమైనవే

139. సూచనలు: నిర్ణయాలు తీసుకునే ముందు ఆ నిర్ణయాలకు ఆధారమైన వాదాలలో ఏవి బలమైనవి, ఏవి బలహీనమైనవి అని తెలిసి ఉండడం అవసరం. బలమైన వాదాలు ప్రశ్నలోని అంశానికి నేరుగా సంబంధం కలిగి ముఖ్యమైనవిగా కూడా ఉంటాయి. బలహీనమైన వాదాలు ప్రశ్నలోని అంశానికి దూరంగా సంబంధం కలిగి ఉంటాయి లేదా అల్పప్రాధాన్యం కలిగి ఉంటాయి.

ఇచ్చిన వాదం బలమైనదో/ బలహీనమైనదో గుర్తించండి.

ప్రశ్న: ప్రతి ఇంటిలో 'కంపోస్ట్ గుంత' ఉండేటట్టు ప్రభుత్వం ప్రోత్సహించాలా?
వాదం-1: కాదు. అసలు కంపోస్ట్ గుంతలు ఎందుకు ఉండాలి?
వాదం-2: అవును. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుని బాధ్యత. కంపోస్టింగ్ వలన చెత్త సరైన పద్ధతిలో వినియోగపడుతూ చెత్తను నిల్వ వుంచే కేంద్రాల నిర్వహణ భారం తగ్గుతుంది.

ఎ. వాదం-1 మాత్రమే బలమైనది

బి. వాదం-2 మాత్రమే బలమైనది

సి. ఇచ్చిన రెండు వాదాలూ బలమైనవి కావు

డి. ఇచ్చిన రెండు వాదాలు బలమైనవి

140. సూచనలు: ఈ కింద ఇచ్చిన రెండు సంఘటనలను పరిశీలించి వాటి మధ్య ఉన్న సంబంధాన్ని నిర్ణయించండి.

సంఘటన-1. జంతు ప్రదర్శనశాల సందర్శకుల సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తోంది.
సంఘటన-2.
జంతు ప్రదర్శనశాల నిర్వహణ సరిగా ఉండడం లేదు. అపరిశుభ్రత పరిస్థితులవల్ల జంతువులు అనారోగ్యానికి గురవుతున్నాయి.

ఎ. సంఘటన-1 ప్రభావం; దానికి ప్రధాన కారణం సంఘటన-2

బి. సంఘటన-2 ప్రభావం; దానికి ప్రధాన కారణం సంఘటన-1

సి. సంఘటన-1 ప్రభావం; కానీ దానికి ప్రధాన కారణం సంఘటన-2 కాదు

డి. సంఘటన-2 ప్రభావం; కానీ దానికి ప్రధాన కారణం సంఘటన-1 కాదు

141. A, B, C, D, E మరియు F అనే ఆరుగురు వ్యక్తులు (అదే క్రమంలో కాకపోవచ్చు) ఒక సరళ రేఖపై ఉత్తర దిక్కును చూస్తూ నుంచొని ఉన్నారు. Dకి కుడిపక్క రెండో స్థానంలో B ఉన్నాడు. Fకు ఎడమ పక్క నాలుగో స్థానంలో A ఉన్నాడు. సరళరేఖకు ఏ చివరిలోనూ F లేడు. Bకి కుడిపక్క రెండో స్థానంలో C ఉన్నాడు. Aకి కుడిపక్క రెండో స్థానంలో ఎవరు ఉన్నారు?

1. E

2. B

3. F
4. C

142. P, Q మరియు Rలు అక్కా చెల్లెళ్ళు. N యొక్క సోదరి M. R యొక్క కుమారుడు N. అయితే Mకు P ఏమవుతారు?
1. సోదరి
2. పిన్ని
3. కజిన్
4. మేనకోడలు

143. ప్రశ్నార్థక స్థానంలో ఏ సంఖ్య రావాలో గుర్తించండి.
-4, 8, -16, 32, -64 ?
1. -128
2. -96
3. 128
4. 96

144. క్లాక్‌ను టెలివిజన్ అని, టెలివిజన్‌ను రేడియో అని, రేడియోను వోవెన్ అని, వోవెన్‌ను గ్రైండర్ అని, గ్రైండర్‌ను ఐరన్ అని పిలిస్తే పచ్చడి చేయడానికి దేనిని ఉపయోగించాలి?
1. రేడియో
2. గ్రైండర్
3. వోవెన్
4. ఐరన్

145. ఈ కింది మాటలను నిఘంటువులో వచ్చే క్రమంలో రాయండి.
1. Endeavor
2. Endorse
3. Endure
4. Endless
5. Endemic
ఎ. 1, 5, 4, 2, 3

బి.  1, 5, 2, 4, 3

సి.  5, 1, 4, 2, 3

డి.  1, 5, 2, 3, 4

146-150 ప్రశ్నలకు సూచనలు

కింద ఇచ్చిన పట్టికను పరిశీలించి ఆ కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.
ఒక పరీక్షకు నాలుగు వేరు వేరు కళాశాలల నుంచి ఐదు వేరువేరు సంవత్సరాలలో హాజరైన, ఉత్తీర్ణులైన వారి సంఖ్యలు

A-హాజరైన వారు  P-ఉత్తీర్ణులైన వారు

TABLE

| | A | | B | | C | | D | |
|---|---|---|---|---|---|---|---|---|
| Year | A | P | A | P | A | P | A | P |
| 2011 | 650 | 420 | 780 | 560 | 670 | 460 | 560 | 440 |
| 2012 | 790 | 530 | 840 | 720 | 830 | 740 | 620 | 520 |
| 2013 | 580 | 380 | 680 | 430 | 480 | 390 | 730 | 620 |
| 2014 | 380 | 260 | 760 | 520 | 430 | 215 | 850 | 730 |
| 2015 | 850 | 650 | 930 | 770 | 770 | 520 | 920 | 690 |

146. 'A' కళాశాల నుంచి 2012, 2013 మరియు 2014 సంవత్సరాలలో హాజరైన మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత?

ఎ.  1170

బి.  1290

సి.  2020

డి.  1750

147. ఇచ్చిన మొత్తం కాలంలో B కళాశాల నుంచి మొత్తం హాజరైన మరియు ఉత్తీర్ణులైన విద్యార్థుల మధ్య తేడా ఎంత?

ఎ.  980

బి.  990

సి.  1000

డి.  970

148. 2014లో 'C' కళాశాల నుంచి ఉత్తీర్ణతా శాతం ఎంత?

ఎ. 60

బి. 75

సి. 40

డి. పైవి ఏవీకావు

149. ఏ కళాశాలలో హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది?

ఎ. A

b. B

c. C

d. D

150. 2013లో అన్ని కళాశాలల నుంచి ఉత్తీర్ణులైన మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత?

ఎ. 2470

బి. 1725

సి. 1820

డి. 2250